తక్షణ విడుదలకోసం

# ప్రపంచ బ్యాంకు

సంప్రదించండి:ఢిల్లీలో:గీతాంజలి ఛోప్రా (91 11) 2461-7241

ఇమెయిల్: gchopra@worldbank.org

వాషింగ్టన్‌లో: కరీనా మనస్సే (202) 473-1729

ఇమెయిల్: kmanasseh@worldbank.org

## భారత దేశంలో గ్రామీణ రహదారుల కార్యక్రమానికి మద్దతు నిస్తున్న ప్రపంచ బ్యాంకు

400 మిలియన్ యుఎస్ డాలర్లతో సేవలు, మార్కెట్లకు గ్రామీణ జనాభాకు అనుసంధానం

వాషింగ్టన్, సెప్టెంబర్ 23 (2004)– భారత దేశంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నేడు 400 మిలియన్ యుఎస్ డాలర్ల సహాయ ప్యాకేజిని మంజూరు చేసింది. గ్రామీణ జనాభాకు మార్కెట్లు, సామాజిక సేవలకు అందుబాటు కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

''భారత దేశంలో దాదాపు 200 మిలియన్ మంది ప్రజలకు అన్ని వాతావరణాలకు తట్టుకునే రహదారుల సౌకర్యం లభించడం లేదు ' అని ప్రపంచ బ్యాంకు సీనియర్ రవాణా రంగ నిపుణుడు పీయర్స్ వికర్స్ అన్నారు. 'దీని వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక కార్యకలాపాలకు అవరోధం ఏర్పడుతుంది. భారత దేశంలో మెజారిటీ పేదలు నివసిస్తున్న గ్రామీణ ప్రాంతాలలో జనాభా ఆర్థిక వ్యవస్థలో పూర్తిగా భాగం కాలేకపోతారు. మౌలిక ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి అత్యవసర సేవలకు వారికి అందుబాటు లభించదు ''.

సరైన గ్రామీణ రహదారి వ్యవస్థ లేకపోవడం పట్ల భారత ప్రభుత్వం ప్రతిస్పందించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పేరుతో గ్రామీణ అనుసంధాన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ జాతీయ కార్యక్రమాన్ని అమలు చేయడంలో మద్దతు నందించేందుకు భారత ప్రభుత్వానికి అందిస్తున్న పరపతి/రుణాల కార్యక్రమంలో ప్రపంచ బ్యాంకు నేడు మంజూరు చేసిన గ్రామీణ రహదారుల ప్రాజెక్టు మొదటిది.

రహదార్ల అనుసంధానం ఎంతో పేలవంగా ఉన్న నాలుగు రాష్ట్రాలు –హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లలో సగానికిపైగా జిల్లాలో గ్రామీణ రహదారి నెట్‌వర్క్ నిర్మాణం, వాటిని కాపాడడంకోసం నిధులు అందించేందుకు భారత ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులకు అదనంగా ఈ నిధులు మంజూరవుతాయి. ప్రస్తుత ప్రాజెక్టు పరిధిని రహదార్లు ఏ మాత్రం బాగులేని బీహార్ వంటి రాష్ట్రాలకు కూడా విస్తరించవచ్చు అని విక్కర్స్ అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు, సరుకుల కదలిక వేగంగా జరగడం, రవాణా వ్యయాన్ని తగ్గించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.ఈ ప్రాజెక్టు నుంచి లభించే ఇతర ప్రయోజనాలలో ప్రాజెక్టు ప్రాంతాలలో సరుకులు, వ్యవసాయ ఉపకరణాల వ్యయం తక్కువ కావడం, మరింత క్రమబద్ధమైన, విశ్వసనీయమైన ప్రజా రవాణా, భూమి విలువలో పెరుగుదల, సేవల కల్పన దారులకు (టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, విస్తరణ సిబ్బంది మరియు వ్యాపారులు) ప్రోత్సాహకాలు మొదలైనవి ఉన్నాయి. విద్య,ఆరోగ్య సౌకర్యాలకు మెరుగైన అందుబాటు స్థాయి, ఇతర మౌలిక సదుపాయాలలో పెట్టుబడుల పెరుగుదలతో పాటు ఈ ప్రాజెక్టు అత్యధిక దిగుబడి సాధించేందుకు, వారి పంటలను విస్తరించేందుకు రైతులకు అవకాశాలు, ప్రోత్సహకాలను కూడా సాధిస్తుంది. నూతన నిర్మాణం, రహదారి పనుల నిర్వహణ రెండింటిలో చెప్పుకోదగ్గ ఉపాధిని కల్పించడం జరుగుతుంది.

భారత దేశంలో పేదరిక నిర్మూలనకు గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేయడమే ప్రధాన చోదక శక్తి అని గుర్తించిన దేశ వ్యూహానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఉన్నది. ప్రతిపాదిత ప్రాజెక్టు రెండు మార్గాల ద్వారా భారత దేశంలో పేదరిక నిర్మూలన లభ్యానికి తోడ్పడుతుందని అంచనా వేయడం జరిగింది అని విక్కర్స్ వివరించారు. ‘‘మొదటిది, ప్రతిపాదిత గ్రామీణ రహదారి మెరుగుదలలు ఆర్థిక కార్యకలాపాల అభివృద్ధికి తోడ్పడడం ద్వారా ఉపాధి, వర్తకం, ప్రత్యేక నైపుణ్యం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పిస్తాయి. రెండవది మెరుగైన రహదారులు కనీస సేవలకు ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ, విద్యకు మెరుగైన భౌతిక అందుబాటును కల్పించడం ద్వారా ప్రాజెక్టు ప్రభావం ఉన్న ప్రాంతాలలో పేదల జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది.’’

దేశ వ్యూహంలో పేర్కొన్న విధంగా ఎంపికచేసుకోవడం, భాగస్వామ్యం, కార్యక్రమానుగుణ వైఖరి అనే మూడు వ్యూహాత్మక సూత్రాలను అనుసరించి ఈ ప్రాజెక్టు కొనసాగుతుందని ప్రపంచ బ్యాంకు కంట్రీ డైరెక్టర్ మైఖేల్ కార్టర్ అన్నారు. ‘‘వచ్చే అయిదు నుంచి ఏడు సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో పూర్తి అనుసంధానం కల్పించాలనే ప్రభుత్వ కార్యక్రమానికి మద్దతు నిచ్చేందుకు పరపతి, రుణాలు, అందించే పరంపరలో ఈ ప్రాజెక్టు మొదటిది. తర్వాతి కార్యకలాపాలను సాధ్యమైనన్ని చోట్ల రంగాల వారీగా అమలు చేయాలనే వైఖరితో రూపొందిస్తారు.’’

మొదటి ఆపరేషన్‌లో భాగంగా అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంకు(ఐబిఆర్‌డి)నుండి 100 మిలియన్ యుఎస్ డాలర్లు, రాయితీతో రుణం ఇచ్చే బ్యాంకు అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివద్ధి సంఘం (ఐడిఏ) నుండి 300 మిలియన్ యుఎస్ డాలర్లు లభిస్తాయి. ఐబిఆర్‌డి రుణం మార్పులకు వీలైన విధంగా విస్తరిస్తుంది. 20 ఏళ్ల గడువు, మరో 5 సంవత్సరాల అనుగ్రహ కాలం ఈ రుణానికి ఉంటాయి. ఐడిఏ రుణానికి 35 ఏళ్ల గడువు, 10 సంవత్సరాల అనుగ్రహ కాలం ఉంటాయి.

భారత దేశంలో ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలకోసం సందర్శించండి:
[http://www.worldbank.org.in/](http://www.worldbank.org.in/)

ఈ ప్రాజెక్టుపై మరింత సమాచారం కోసం సందర్శించండి:
[http://www.worldbank.org.lv/external/default/main?pagePK=64027221&piPK=64027220&theSitePK=295584&menuPK=295617&Projectid=P077977](http://www.worldbank.org.lv/external/default/main?pagePK=64027221&piPK=64027220&theSitePK=295584&menuPK=295617&Projectid=P077977)